క్లుప్తంగా

శాస్త్రోక్తంగా కైశిక ద్వాదశి



ఉత్సవమూర్తులకు తిరుమంజనం నిర్వహిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ: అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కైశిక ద్వాదశిని పురస్కరించుకుని శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. తెల్ల వారుజామున మూలమూర్తులను సుప్రభాత సేవతో మేలుకొలిపి దివ్యదర్శనం అనంతరం నిత్యపూజలు చేపట్టి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రహ్లాదవరదస్వాములను ఆలయ ముఖ ద్వార మండపంలో కొలువుంచి పంచామృతాలతో అభిషేకించి మహామంగళహారతి పట్టారు. రాత్రి విశేష అలంకరణలో అహోబిలేశుడు ఉభయ దేవేరులతో పల్లకీపై కొలువుదీరి విహరించారు.

కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గాంధీ చౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా శ్రీకాళికాంబదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్‌కు ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం అనంతరం వివిధ రకాల పూజలు నిర్వహించి వివిధ పూలతో అలంకరించారు. అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించి మహామంగళ హారతులు ఇచ్చారు. ఈఓ లక్ష్మీనారాయణ, ఆరవేటి వాసు, విజయ్‌కుమార్, అర్చకులు సుబ్బాచారి, రాఘవేంద్రాచారి, సుబ్రమణ్యం శాస్త్రి, తిమ్మయ్య, నరసింహులు పాల్గొన్నారు.

మంగళ కైశిక ద్వాదశి వేడుకలు

తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం పాన్నాపురం ఎస్సీ కాలనీలో శ్రీ లక్ష్మీచెన్నకేశవ ఆలయంలోమంగళ కైశిక ద్వాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మల్లు వెంకట రెడ్డి, అర్చకుడు మన్నె మహేష్, రమేష్, నాగయ్య, నరసింహులు, పామయ్య, విజయుడు, శేషమ్మ, సుభద్ర పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

చాగలమర్రి: ఈ నెల 19- 21వ తేదీ వరకు మిడుతూరులో జరిగిన 67వ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ బాలికల విభాగం పోటీల్లో కర్నూల్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని మనీషా ప్రతిభ చూపి జట్టు గెలుపునకు కృషి చేసిందని ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు.శుక్రవారం మనీషాను అభినందించారు. విద్యార్థినికి బంగారు పతకంతో పాటు ప్రశంశా పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైకిళ్ల పంపిణీ

గోస్పాడు: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ బాలచంద్రుడు అన్నారు. మండలంలోని దీబగుంట్ల జూనియర్ కళాశాల విద్యార్థినులకు యుగంధర్ రెడ్డి సహకారంతో శుక్రవారం పది మంది విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. చిన్ననాగిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మారుతీ, దస్తగిరి, కరిముల్లా, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు శత సహస్ర కార్తీక దీపోత్సవం

నంద్యాల(వ్యవసాయం): కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం రెడ్డి సంఘం సేవా సంఘం ఆధ్వర్యంలో శతసహస్ర కార్తీక దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు ఆర్‌వీ సుబ్బారెడ్డి, సంఘం మహిళా అధ్యక్షురాలు బాచం రామేశ్వరమ్మ శుక్రవారం తెలిపారు. వారు మాట్లాడుతూ స్థానిక చిన్నచెరువు కట్ట వద్ద ఉన్న మూలమఠంలో ఆదివారం సాయంత్రం కార్తీక దీపోత్సవం, జ్వాలాతోరణం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

వైద్యుల సలహా మేరకే మందులు వాడండి

నంద్యాలటౌన్: ప్రాణాలను కాపాడే యాంటీ బయోటిక్స్ మందులను వైద్యుల సలహా మేరకే వినియోగించాలని జిల్లా వైద్యారోగ్యాధికారి వెంకటరమణ సూచించారు. స్థానిక కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన యాంటిమైక్రోబయల్ అవగాహన వారోత్సవాల ముగింపు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యాధి తీవ్రత, రోగి శరీర స్థితిని బట్టి ఎంత మోతాదు, ఎన్ని రోజుల పాటు వినియోగించాలని వైద్యులు సూచనలిస్తారన్నారు. ప్రజలు సొంత వైద్యం పాటించి యాంటిబయోటిక్స్ వినియోగించడం వల్ల భవిష్యత్‌లో అనారోగ్య సమస్యలు వచ్చినపుడు చికిత్స నిమిత్తం వైద్యులు ఇచ్చే మందులు పనిచేయకపోయే పరిస్థితి నెలకొంటుందన్నారు. సొంత వైద్యం ఎంత ప్రమాదకరమో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, కమ్యూనిటీ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శాంతాబాయి, డాక్టర్లు కాంతారావునాయక్, జగదీష్‌చంద్రారెడ్డి, సునీత, శివరాం పాల్గొన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

బొమ్మలసత్రం: పిల్లలతో పనిచేయించుకునే యజమానులపై కఠిన చర్యలు తీసుకుటామని జిల్లా ఇన్‌చార్జ్ అధికారి, సహాయ కార్మిక కమిషనర్ బశీరున్నీసా బేగం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 నుంచి డిసెంబర్ 10 వరకు బాల, కౌమార కార్మికుల పరిరక్షణకు రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్యను నియమించామన్నారు.

సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

దొర్నిపాడు: రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు ప్రజలకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ జయప్రసాద్ శుక్రవారం సూచించారు.



3వ వార్డులో మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్



27వ వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



బోయలకుంట్లలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



దీబగుంట్లలో బోర్డును ఆవిష్కరిస్తున్న పీపీ నాగిరెడ్డి



పెద్దకంబలూరులో పథకాలను వివరిస్తున్న దృశ్యం

మంచి చేస్తున్నందుకే ప్రజల్లోకి వెళ్తున్నాం



తుడుమలదిన్నెలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



ఆళ్లగడ్డలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



కొండాపురంలో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, సర్పంచ్



మల్లేవేములలో డిస్‌ప్లే బోర్డును ప్రదర్శిస్తున్న దృశ్యం

నంద్యాల (సిటీ): ప్రతి ఒక్కరికీ అర్హత ఆధారంగా సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు అన్నారు. పట్టణంలోని పలు వార్డులలో వార్డుకు పోదాం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

- 3వ వార్డు నడిగడ్డలో అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ అబ్దుల్ సమ్మద్ వార్డుకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాలు డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. కౌన్సిలర్ మాట్లడుతూ నాలుగున్నర సంవత్సరాల్లో సంక్షేమాభివృద్ధికి రూ.17.25 కోట్లతో లబ్ధి చేకూరిందన్నారు.
- 16వ వార్డులో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డులో రూ.14.03 కోట్లు డీబీటీ, నాన్ డిబిటిల రూపంలో అందిందన్నారు. డీఈ జయభారతరెడ్డి, వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కాల్వ నాగరాజు పాల్గొన్నారు.
- 27వ వార్డులో ఇంచార్జ్ దేవనగర్ బాషా, కో ఆప్షన్ సభ్యురాలు శోభ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వార్డులో రూ.22.36 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూపించే బోర్డును ప్రారంభించారు. కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, సన్నల సాయిరాం రెడ్డి, కారు రవికుమార్ పాల్గొన్నారు.

శిరివెళ్ల: చంద్రబాబు ఇస్తున్న హామీలన్నీ బోగస్ అని ఎంపీపీ నాయక్ వసీం విమర్శించారు. శుక్రవారం బోయలకుంట్ల గ్రామంలో సర్పంచ్ జింకల నాగన్న ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్తి స్థాయిని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు సచివాలయంలో డిస్‌ప్లే బోర్డు, బ్రోచర్లను ప్రారంభించారు. గ్రామంలో రూ.26 కోట్ల మేర సంక్షేమం, అభివృద్ధి రూపంలో వెచ్చించారని చెప్పారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, సొసైటీ చైర్మన్ జింకల శివలింగం, దేవస్థానం చైర్మన్ నారాయణ, కో- ఆప్షన్ మెంబర్ జిలానీ బాషా, గోవిందరాజులు, సచివాలయ కన్వీనర్లు, జింకల నారాయణ, మాబుబాషా, సంతోషమ్మ, మహదేవపురం సర్పంచు పెద్ది రమణయ్య పాల్గొన్నారు.

గోస్పాడు: ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి అన్నారు. మండలంలోని దీబగుంట్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని శుక్రవారం ఈఓఆర్‌డీ అనసూయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామానికి రూ.39.35 కోట్లను సంక్షేమ పథకాల కింద ప్రజలకు అందించినట్లు తెలిపారు.

రుద్రవరం: సంక్షేమ పథకాలను అందుకొని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి మద్దతుగా నిలుద్దామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నాగేష్ ప్రజలను కోరారు. మండలంలోని పెద్దకంబలూరులో నోడల్ అధికారులు శ్రీనివాసశర్మ, షాహినూర్ పల్లెకు పోదాం అనే కార్యక్రమం నిర్వహించారు. డిస్‌ప్లే బోర్డు ప్రారంభించిన అనంతరం నాయకులు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు కాలనీలకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారుకు అందించి సాయాన్ని వివరించారు. ఎర్రం నర్సిరెడ్డి, రామసుబ్బారెడ్డి, కోటకొండ సర్పంచు వెంకటేష్ ఉన్నారు.

ఉయ్యాలవాడ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధిని గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరిద్దామని జెడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మీదేవి, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ సూచించారు. శుక్రవారం మండలంలోని తుడుమలదిన్నె గ్రామ సచివాలయ ఆవరణలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డిస్‌ప్లే బోర్డును మాజీ సర్పంచ్ శింగిరెడ్డి దస్తగిరిరెడ్డి, నాయకులు అంబటి ఈశ్వరయ్య, అధికారులు కలిసి ఆవిష్కరించారు. ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.15,01,44,973లు ఖర్చు చేశామన్నారు. ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

దొర్నిపాడు: మండలంలోని కొండాపురం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం సర్పంచ్ మాధవీలత అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సచివాలయ పరిధిలో రూ.25.61కోట్లను ఖర్చు చేసిందన్నారు. జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డి, పయిడేల శివరామిరెడ్డి, లక్కు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచి విజయలక్ష్మి, సొసైటీ చైర్మన్లు భూమా చెంచిరెడ్డి, డీలర్ శివుడు, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఈఓపీఆర్డీ శ్రీనివాసులు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యమని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి అన్నారు. వార్డుకు పోదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 10వ వార్డు సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ ఆవరణలో సంక్షేమ ఫలాల బోర్డును ఆవిష్కరించిన అనంతరం ప్రధాన కూడలిలో పార్టీని జెండాను ఎగురవేశారు.

చాగలమర్రి: మండలంలోని మల్లెవేముల గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ బాబులాల్, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడుతో కలిసి డిస్‌ప్లే బోర్డును ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్‌లు ఈదుల సరోజమ్మ, సర్పంచ్ గోవిందయ్య, దస్తగిరి రెడ్డి, గోట్లూరు ఉప సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, నాయకులు మల్లారెడ్డి, బాబుల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రంగయ్య పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): మండలంలోని మిట్నాల గ్రామ సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ చిన్నతిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రూ.20.12 కోట్లకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఈఓఆర్‌డీ మహిధర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(అర్బన్): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని భీమవరం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల బుక్‌లెట్లను గ్రామస్తులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబుకు ఏనాడు పేదలు గుర్తుకు రాలేదని, అలాంటిది ఇప్పుడు బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ అంటే నమ్మేదెవరని ఎద్దేవా చేశారు. హామీలు ఇచ్చి ఎగ్గొట్టే నైజం చంద్రబాబుదని విమర్శించారు. నాలుగున్నరేళ్లలో జగనన్న పాలనలో జరిగిన మేలును ప్రజలు గమనించాలని కోరారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జెడ్పీటీసీ గోకుల కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, ఎంపీటీసీ రఘురామిరెడ్డి, సర్పంచ్ సుభద్రమ్మ, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ సుగుణశ్రీ, ఈఓఆర్డీ మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నంద్యాల పట్టణంలో..

నంద్యాల(సిటీ): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 10వ వార్డు ములాన్‌పేట కౌన్సిలర్ మజీద్‌తో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ హుసేన్, కౌన్సిలర్ కృష్ణమోహన్, కోఆప్షన్ సభ్యులు సలాముల్లా, నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్‌కుమార్, సోమశేఖర్‌రెడ్డి, రహంతుల్లా, పార్థుడు, గన్నికరీం, గోపాల్‌రెడ్డి, దండే సుధాకర్, అమీర్‌బాషా, మబ్బులు, అన్వర్ బాషా పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల క్రీడాకారులు తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించడంతో శుక్రవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అభినందించారని తైక్వాండో చాంపియన్‌షిప్ మాస్టర్ అబ్దుల్ మజీద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 18, 19 తేదీల్లో గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన సబ్ జూనియర్, కాడెడ్ రాష్ట్రస్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో నంద్యాలకు చెందిన క్రీడాకారులు జూనియర్ విభాగంలో అనఫ్రా జోయా, పల్లవి, మనీషా, మహమ్మద్ అంజాద్‌లు బంగారు పతకాలు, కాడెడ్ విభాగంలో పి.మేఘన, నీరజా, జననిలు రజిత, ప్రణీతేశ్వరి కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. డిసెంబర్ 1 - 3వ తేదీ వరకు డెహ్రాడూన్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

అభివృద్ధి చేసి చూపుతున్నాం

నంద్యాల (సిటీ): పట్టణంలో అభివృద్ధి చేసి చూపుతున్నామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి అన్నారు. 9వ వార్డులో రూ.20లక్షలతో వేసిన సీసీ రోడ్డును కౌన్సిలర్ నాగమ్మతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యం దృష్టిలో ఉంచుకుని వేగాంగా పనులు పూర్తి చేస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నాం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసీ

నంద్యాల: జిల్లాలో స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజున పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫారంలు, ఎస్ఎస్ఆర్-2024 సమయంలో స్వీకరించిన ఫారంలు, అనోమలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్ రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్‌పై రిపోర్ట్ లు, ఎపిక్ కార్డుల జనరేషన్ - పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, తదితర అంశాలపై శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటి నుంచి ఇప్పటి వరకు ఫారం-6, 7, 8 దరఖాస్తులు 6,803 పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6 దరఖాస్తులు 1590, ఫారం-7 దరఖాస్తులు 4,296, ఫారం-8 దరఖాస్తులు 917 దరఖాస్తులను నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారులు, తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల పాపులేషన్ రేషియో, జెండర్ రేషియో, జంక్ క్యారెక్టర్స్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉండి పెండింగ్‌లో ఉన్న వాటికి సంబంధించి ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తామన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా రెండు శాతం అదనంగా తొలగింపులు చేసి ఉంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. జంక్ క్యారెక్టర్స్, 10కి పైన ఎలక్టోరల్స్ ఉన్నవాటికి సంబంధించి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్‌ఓ పుల్లయ్య, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం.దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల విభాగం తనిఖీ..

కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగ సెల్‌ను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెల 21వ తేదీ నాటికి ఓటర్ల జాబితాలో నమోదైన ఓటర్లందరినీ ఏపీ కార్డ్స్ కోసం డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత వివరాలను ప్రింటింగ్‌కు పంపాలని నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు సూచించారు. జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి, డీఆర్‌ఓ పుల్లయ్య ఉన్నారు.

ఇష్టానుసారంగా మందులు వాడొద్దు

రుద్రవరం: వైద్యుల సలహా లేకుండా యాంటిబయోటిక్స్ మందులు వాడరాదని డాక్టర్ బాబు సూచించారు. మండలంలోని నర్సాపురం పీహెచ్‌సీలో శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైనప్పుడు స్వతహాగా మెడికల్ షాప్‌లకు వెళ్లి మందులు కొనుగోలు చేయరాదని, చెప్పారు.

ఆకతాయికి జైలుశిక్ష

నంద్యాల(వ్యవసాయం): ఆకతాయికి జైలు శిక్షను ఖరారు చేస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి తీర్పునిచ్చారని పోలీసు సిబ్బంది శుక్రవారం తెలిపారు. వివరాలు.. పొన్నాపురం కాలనీకి శివకుమార్ ప్రభుత్వాసుపత్రి వద్ద రోడ్డుపై వెళ్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండగా స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా 14 రోజులు జైలు శిక్ష విధించారని చెప్పారు.

వైద్యాధికారికి సన్మానం

ఉయ్యాలవాడ : స్థానిక 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ చిత్తూరు జిల్లా కుప్పం మెడికల్ కళాశాలకు బదిలీపై వెళ్లిన రమేష్‌చంద్ర బాలాజీని శుక్రవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఎన్‌జీఓల సంఘం ఉపాధ్యక్షుడు దస్తగిరిరెడ్డి మాట్లాడారు. అనంతరం వైద్యాధికారులు అపర్ణ, వెంకటసుబ్బయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు దస్తగిరి, రామచంద్రుడు ఘనంగా సన్మానించారు.

నిర్లక్ష్యం వీడండి

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు ఫిట్ ఇండియా రిజిస్ట్రేషన్‌లో నిర్లక్ష్యం వీడాలని డీఈఓ సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫిట్ ఇండియా రిజిస్ట్రేషన్‌లో నంద్యాల జిల్లా అట్టడుగు స్థానంలో ఉందని, రెండు రోజుల్లో ప్రతి వ్యాయామ ఉపాధ్యాయుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ 15వ తేదీ వరకు ఫిట్ ఇండియా వారోత్సవాలు నిర్వహించి, ఫొటోలు అప్‌లోడ్ చేయాలన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని చిన్నచెరువు కట్ట వద్ద ఉన్న నిమిషాంబదేవి ఆలయాభివృద్ధికి చిత్తారి ఉద్దండి నాగరాజు వర్మ జ్ఞాపకార్థం శుక్రవారం వారి కుటుంబ సభ్యులు ఆలయ అధ్యక్షుడు వెంకన్నవర్మకు విరాళం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి రూ.5.11లక్షల నగదు, అమ్మవారికి రూ.8.5 గ్రాముల బంగారు నేత్రాలను విరాళంగా అందజేశారని చెప్పారు.

ఇరువర్గాల ఘర్షణ

ఆళ్లగడ్డ: మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామంలో ఓ ఇంటి స్థలం విషయంలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారని సీఐ రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు.హరి కల్యాణ్, చిన్నస్వామి ఒక వర్గం కాగా మరో వర్గమైన సిద్ధు, లక్ష్మీదేవి ఇంటి స్థలం విషయంలో రాళ్లు, ఇటుకలతో కొట్టుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

నంద్యాల(అర్బన్): రేషన్ పంపిణీలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. డిసెంబర్ నెల కోటాలో బియ్యంతో పాటు చక్కెర, కందిపప్పు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. స్థానిక నిశాంత్ భవన్‌లో శుక్రవారం రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు.

కమనీయం తులసీ దామోదర కల్యాణం



అమ్మవారిశాలలో కల్యాణం జరిపిస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): కార్తీక మాసం శుద్ధ ద్వాదశిని పురస్కరించుకొని శుక్రవారం సంజీవనగర్ రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో దామోదర కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు, తులసీ దేవిల ప్రతిమలను అలంకరించి శాస్త్రోక్తంగా వేదపండితులు సుధీంద్రాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. అలాగే.. మెయిన్‌బజార్‌లో వెలసిన అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తులసీ దామోదర కల్యాణం జరిపించారు. సంఘం అధ్యక్షుడు వాసు, రామశేషు, మహిళా మండలి అధ్యక్షురాలు ఇందుమతి, శోభారాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మోసపూరిత మాటలు నమ్మకండి



చిన్నకంబలూరులో వృద్ధుడికి బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల

రుద్రవరం: అధికారమే పరమావధిగా టీడీపీ మోసపూరిత ప్రకటనలతో మళ్లీ ప్రజల వద్దకు వస్తుందని వారి మాయ మాటలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని చిన్నకంబలూరు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఆయనకు స్థానికుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. దీంతో పలువురు.. లేవుట్ స్థలాల్లో ఉంటున్నామని వాటికి పట్టాలు ఇప్పించాలని, అలాగే కొత్త విద్యుత్ స్తంభాలు,తీగలు వేయించాలని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి,ఎంపీపీ బాలస్వామి,సింగిల్‌విండో చైర్మన్ నాగేశ్వరరెడ్డి,ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శాంతన్న, పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మదార్ సాహెబ్, రమణారెడ్డి, కాంతారెడ్డి,వినోద్,రవిరెడ్డి,దేవగుడి జాకీర్,భైరి శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి,కన్వీనర్ నాగేష్,సర్పంచు తలారి చెన్నప్ప,బాలీశ్వరెడ్డి,మధు, శేషు,డేగాని వెంకటేష్, పామన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో మహిళలకు పెద్దపీట



మాట్లాడుతున్న పోతుల సునీత

నంద్యాల(సిటీ): గత ప్రభుత్వాల కన్నా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తూ 50శాతానికి పైగా పదవులు, రాజ్యాధికారంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. అన్ని రాష్ట్రాల కంటే ముందుగా మహిళలకు 50శాతం రిజర్వేషన్లకు పచ్చ జెండా ఊపిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన టీడీపీకి 2019 ఎన్నికలో ప్రజలు పుట్టగతులు లేకుండా చేశారని గుర్తుచేశారు. నందమూరి బాలకృష్ణ లైంగిక వేధింపులకు సంబంధించి పలువురు సినీతారలు మీడియా ద్వారా తమగోడును వెల్లబోసుకుంటున్నారన్నారు. శకుంతలమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి పాల్గొన్నారు.

సిబ్బంది శ్రేయస్సు కోసమే గ్రీవెన్స్‌డే



వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

బొమ్మలసత్రం: పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరం వివిధ పోలీస్‌స్టేషన్ల నుండి వచ్చిన సిబ్బంది నుంచి ఐదు వినతులను స్వీకరించారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ సూర్యమౌళి, నాగరాజు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

వ్యాపారులు, రియల్ ఎస్టేట్, ఐటీ ప్రొఫెషనల్స్‌ను లక్ష్యంగా చేసుకుని బిట్ కాయిన్స్, క్రిప్టో కరెన్సీలపై ఇన్వెస్ట్ చేయాలని వచ్చే వాట్సప్ లింకులు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇస్తామంటూ వచ్చే నకిలీ లింకులు పంపి రిజిష్టర్ చేసుకోవాలనే సందేశాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అనాలోచితంగా వాటిపై క్లిక్ చేసి ఇన్వెస్ట్ చేసి మోస పోవద్దని కోరారు. నష్టపోయిన వారు వెంటే స్థానిక పోలీసులకు లేదా హెల్ప్ లైన్ నంబర్ 1930 లేదా నంద్యాల సైబర్ క్రైం నంబర్ 9154987034 సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.